## సిపిఐ 16వ మహాసభలను జయప్రదం చేయాలి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

సిపిఐ పార్టీ తాడిపత్రి నియోజకవర్గ 16వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ రంగయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రంగయ్య మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ పేదల అభ్యున్నతకై పాటుపడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు. శత జయంతి ఉత్సవాల సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గంలో నిర్వహించనున్న సిపిఐ పార్టీ 16వ మహాసభలకు కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు అందరూ హాజరై జయ ప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి.జాఫర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజారెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కేశవరెడ్డి హాజరవుతారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తాడిపత్రి మండల కార్యదర్శి ఏ.నాగరంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

- సిడిపిఓ సాజిదాబేగం

యాడికి, ఆగస్టు 2 ప్రభాతవార్త



ముర్రుపాల విశిష్టతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ సాజిదాబేగం

మండలంలోని ఆయా గ్రామాల్లోని పలు అంగన్‌వాడి కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయా శాఖల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి అంగన్‌వాడి కేంద్రం-14, రాయలచెరువు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం-2 లో సిడిపిఓ సాజిదాబేగం చిన్నారుల తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరము నిర్వహిస్తామని అయితే ముర్రుపాలు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయన్నారు. తల్లిపాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహిస్తామన్నారు. చిన్నారులకు వివిధ దశల్లో తల్లిపాల వలన కలిగే సత్ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంషాద్‌బేగం, అంగన్‌వాడి కార్యకర్తలు మహాలక్ష్మి, గీతిక, కుమారి, ఆదిలక్ష్మి, రాయలచెరువు అంగన్‌వాడి కార్యకర్తలు పార్వతి, సుగుణ, అనసూయ, శివలక్ష్మి, సుజాత, సునీత, ఆయా శాఖల సిబ్బంది, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు




తాడిపత్రిటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఇటీవల ముగిసిన పాలిటెక్నిక్ తుది విడత ప్రవేశాల అనంతరం మిగిలిన సీట్లను కళాశాలలో నేరుగా అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్‌లో ఉత్తీర్ణత పొంది ఎక్కడా అడ్మిషన్ పొందని వారు ఎస్ఎస్‌సిలో పాస్ అయి వుండి పాలిసెట్ రాయని విద్యార్థులు కూడా స్పాట్ అడ్మిషన్ ద్వారా సీట్ పొందవచ్చన్నారు. కన్వీనర్ కోటాలో మిగిలిన మిగిలిన సీట్లు ప్రవేశ పరీక్ష రాయని వారికి ఎస్ఎస్‌సిలో వచ్చిన మార్కుల ఆధారంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 4వతేదీలోపు అప్లికేషన్ పూర్తి చేసి కళాశాలలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 5వతేదీ ఉదయం 10 గంటలకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జెరాక్స్, 3 ఫోటోలతో హాజరు కావాలన్నారు. సీట్ పొందిన అభ్యర్థులు కళాశాల ఫీజు, కౌన్సిలింగ్ ఫీజు వెంటనే చెల్లించాల్సి వుంటుందన్నారు. తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, ఎలక్ట్రికల్ (ఇఇఇ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఇఎస్ఇ) బ్రాంచుల్లో సీట్లు వున్నాయని స్పాట్ అడ్మిషన్ ద్వారా చేరే విద్యార్థులకు ఉపకార వేతన సౌలభ్యం వుండదని ప్రిన్సిపాల్ తెలిపారు.

## పేదింటి కుటుంబంలో మెరిసిన విష్ణువర్ధన్

యల్లనూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాల్లో యల్లనూరు గ్రామానికి చెందిన పేదింటి విష్ణువర్ధన్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఫలితాల్లో విజయం సాధించి గ్రామానికి గౌరవం తీసుకొచ్చాడు. విష్ణువర్ధన్ తల్లిదండ్రులు సాధారణ కూలీ కుటుంబానికి చెందినవారు. కుమారుడు పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రుల ఆనందానికి హద్దులు లేవు.

## దోపిడీల నియంత్రణకు అధికారులు సహకరించాలి

- సిఐ నరేంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, ఎస్సై

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త

దోపిడీల నియంత్రణకు బ్యాంకు, ఏపిఎస్‌డిఎస్ఎల్ అధికారులు సహకరించి తగు సూచనలు ఇచ్చి సహకరించాలని నల్లమాడ సిఐ నరేంద్రారెడ్డి అధికారులను కోరారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జునరెడ్డితో కలసి బ్యాంకు, విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ఇటీవల సర్కిల్ పరిధిలోని అమడగూరు, నల్లమాడ, ఓడిసి మండలాల్లో వ్యవసాయ బోర్ల వద్ద రైతుల ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరును దోచుకువెళుతున్న సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు ఎం చేయాలో తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఇనుప చువ్వలతో రక్షణ కవచం నిర్మిస్తే ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు. గతంలో ఇలా కవచాలు ఏర్పాటు చేసి దోపిడీలను అరికట్టడం జరిగిందన్నారు. ఆ దిశగా రైతులకు తెలిపి రక్షణ కవచాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఖాతాల్లో ఉన్న డబ్బులు ఖాతాదారుల ప్రమేయం లేకుండా ఖాళీ అవుతున్నాయని వీటిపై అనేక కేసులు నమోదయా ్యయన్నారు. కొందరు కేటుగాళ్ల బ్యాంకులకు సైతం కన్నాలు వేసి బ్యాంకులోని నగదు, నగలు దోచుకువెళుతున్నారన్నారు. బ్యాంకుల చుట్టూ కాంతి వెదజల్లేలా లైట్లు ఏరా ్పటు చేసుకోవాలన్నారు. అంతే కాకుండా బ్యాంకుకు నలువైపులా నిఘా వ్యవస్థతో పాటు సెక్యూరిటీని పెంచుకోవాలని సూచించారు. సమావేశంలో డిఈ ఓబులేసు, ఏఈ గౌరిశంకర్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి



మెగా చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని వ్యవసాయాశాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మొదటి విడత ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి మాట్లాడుతూ తమ ప్రభుత్వం చెప్పినట్లుగా ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేలు పెట్టుబడి సాయాన్ని మూడు విడతలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా పిఎం కిసాన్ మొత్తం 2 వేలు, అన్నదాత సుఖీభవ కింద 5 వేలు కలుపుకుని రైతుల అకౌంట్‌లో 7 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని రైతులు తమ కావాల్సిన విత్తనాలు, పురుగు మందులకు వినియోగించు కోవాలన్నారు. ఈ మధ్యకాలంలో డ్రోన్ల వినియోగం ఎక్కువైందని వీటిని ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా క్రాప్ ఇన్సూరెన్స్‌ను ఈనెల 15వతేదీ వరకు చెల్లించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ యాంత్రీకరణలో రైతులకు త్వరలో మినీ ట్రాక్టర్లు, పెద్ద ట్రాక్టర్లు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు త్వరలో అందచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రవి, స్థానిక వ్యవసాయ అధికారి ఆంజనేయులు, పెద్దవడుగూరు మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ, నియోజకవర్గ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సిడిపిఒ సాజిదాబేగం తెలిపారు. పట్టణంలోని వడ్లపాలెం అంగన్‌వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సాజిదాబేగం మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని, శిశువు జన్మించిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగిస్తాయన్నారు. శిశువుకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. తరువాత శిశువు ఆరోగ్యం కోసం అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు కొనసాగించాలని డబ్బా పాలు ఉపసంహరించుకోవాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమాదేవి, కోఆర్డినేటర్ పల్లవి, అంగన్‌వాడి టీచర్ లలిత, ఆశ వర్కర్, ఆయా, తల్లులు పాల్గొన్నారు. అలాగే పాతకోట 1, 2 అంగన్‌వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ రామలక్ష్మి, కౌన్సిలర్ ఫైజాన్, ఏఎన్ఎం గీతాంజలి, ఎంఎస్‌కె రహిమా, ఆర్‌పి లక్ష్మీ, అంగన్‌వాడి టీచర్లు రాధిక, శ్రీవిద్య పాల్గొన్నారు.

## జిల్లాలో బిజెపిని మరింత బలోపేతం చేస్తా

- మైదుకూరు ఆంజనేయులు



ఆంజనేయులును సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

జిల్లాలో భారతీయ జనతాపార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు పేర్కొన్నారు. బిజెపి అంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మైదుకూరు ఆంజనేయులును శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి ప్రతాప్‌రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ జంగంరెడ్డి అంకాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా మంచి పదవులు వస్తాయని, పట్టణంలో ఏ బాధ్యత ఇచ్చినా కూడా ఎంతో క్రమశిక్షణగా ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ ముఖ్యంగా తాడిపత్రి పట్టణ సమస్యలపై అనునిత్యం పనిచేస్తూ భారతీయ జనతా పార్టీని ముందుకు తీసుకెళుతూ ఈరోజు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు హరీష్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగనాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనాయకులు, మాజీ మండల అధ్యక్షుడు రాంబాబు, రూరల్ అధ్యక్షుడు శేషానందరెడ్డి, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు విజయలక్ష్మి, అమరవాణి, చేనేత జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్‌రెడ్డి, భీమలింగేశ్వరరెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వరరావు, వేణు వంశీ, రంగ, పద్మ, ఆనంద్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ




గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ రామాంజనేయరెడ్డి

యల్లనూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మేడికుర్తి గ్రామంలో నాకాబంది నిర్వహించారు. ముందుగా అనుమానం వున్న ఇళ్లలో క్షుణంగా తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ వైసిపి, టిడిపి నాయకులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంతంగా వుండాలని ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని అలా కాకుండా ఫ్యాక్షన్ కార్యకలాపాలు కొనసాగిస్తే తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. అలాగే గ్రూప్ రాజకీయాలు చేయడం వంటివి మానుకొని అందరూ కలిసి మెలిసి జీవించాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌నారాయణ, వెంకటేష్, కానిస్టేబుల్ నాగరాజు, బాష, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

అమడగూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, రాష్ట్ర పట్టణ మౌలిక ఆర్థిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కాలేనాయక్, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి రాజశేఖర్, బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శరత్‌కుమార్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు కెవి రమణారెడ్డి, ఒ.చంద్రశేఖర్‌రెడ్డి, తెలుగు యువత రామాంజులు, సింగల్ విండో డైరెక్టర్ ఆదినారాయణ, మాజీ ఎంపిపి రామచంద్ర, డీలర్లు బిజెపి సురేంద్రరెడ్డి, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, బూత్ కన్వీనర్ బిఎన్ మూర్తి, ఎఫ్ఏలు గిరివర్ధనరెడ్డి, రంగప్ప, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవం

నంబులపూలకుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల గురించి వివరిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట వన్ అంగన్వాడి సెంటర్‌లో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కదిరి ప్రాజెక్ట్ సిడిపిఒ రాధిక ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.నర్సమ్మ తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శంకరమ్మ, అంగన్వాడి కార్యకర్త శోభ, సల్మా, ఆశలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## బాల్యవివాహాలపై అవగాహన




కిషోర్ బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ

నల్లచెరువు,ఆగస్ట్ 2, ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కిషోరి వికాసంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ల జయమ్మ, పద్మావతి, ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కిషోరీ బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలులకు 21 సంవత్సరం పూర్తి అయ్యేంతవరకు వివాహాలు చేసుకోరాదన్నారు. చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు వస్తాయన్నారు. చిన్న వయసులో వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ ,అంగన్వాడి కార్యకర్తలు సర్పతి. కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు ఆగస్టు 2 ప్రభాతవార్త



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సత్య ప్రమాణాలకు పేరు గాంచిన శ్రీ పాలపాటి దిన్ని ఆంజనేయస్వామి శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా దేవాద య ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఈవో మురళీకృష్ణ ఆలయ అర్చకులు ఆంజనేయులు దాస్ ఆధ్వర్యంలో



క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు

ఆంజనేయ స్వామికి ఉదయాన్నే అభిషేకాలు ఆకు పూజలు ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన. దాతలు వాల్మీకి స్కూల్ పవన్ కుమార్ రెడ్డి. అనిల్ కుమార్ రెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మూడు గంటలకి స్వామి వారి ఉత్సవ విగ్రహంతో ప్రాకారోత్స్నవ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ రాజశేఖర్ ఎద్దుల అంజనప్ప పాల్గొన్నారు భక్తులు కోలాటాలతో చెక్కభజనలతో స్వామివారి పూజా కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు

## పాముురాయి మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 02 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం సోమల దొడ్డి పంచాయతీ పాముురాయి టీడీపీ నాయకులు సచివాలయం సిబ్బంది తో కలసి ప్రజల సమస్య పరిష్కారంలో భాగంగా మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమంలో నిర్వహించి అక్కడ నివసించే ప్రజల నుంచి సమస్య లకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమం లోతెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

అమడగూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త

అమడగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫైరోజాబేగం, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్రనాయక్‌లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఫైరోజాబేగం ఆసుపత్రి కాంపౌండులోపల పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించాలని వైద్యాధికారి డాక్టర్ అపర్ణను, సిబ్బందిని ఆదేశించారు. తదుపరి రోగులకు అందుతున్న సేవలను, వాటి రికార్డులను పరిశీలించారు. ఫార్మసీని, ల్యాబ్, కంప్యూటర్ గదిని, వార్డు, కాన్పు గదులను పరిశీలించారు. మండలంలో జరిగిన గర్భస్రావపు కేసుల గురించి ఆరాతీశారు. లింగ నిర్ధారణ కొరకు కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, మహిళా కానిస్టేబుల్, అంగన్‌వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. మందుల కొరత లేకుండా చూసుకొని రోగులకు, గర్భవతులకు, బాలింతలకు మెరుగైన సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్రనాయక్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. సకాలంలో గర్భవతులకు, చిన్న పిల్లలకు టీకాలు వేయాలన్నారు. ఆసుపత్రిలోని రికార్డులు, ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఫక్రుద్దీన్, స్టాఫ్ నర్సులు అపర్ణ, మల్లిక, సూపర్‌వైజర్లు ఇర్ఫాన్‌బాషా, నాగమ్మ, ఫార్మసీ ఆఫీసర్ రామునాయక్, సిబ్బంది జయలక్ష్మి, జయలక్ష్మమ్మ, పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకి ఆరోగ్యము

అనంతపురం రూరల్, అగస్ట్ 02 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ఇన్స్ట్రక్షన్స్మేరకు అనంతపురం రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ భారతి ఆధ్వర్యంలో రెడవ సెక్టార్ సోమలదొడ్డి 1, 2 మినీ అంగన్వాడి కేంద్రాల నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముఖ్య అతిథులుగా సిడిపిఓ ఉమాశంకరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెల ఒకటి నుంచి ఏడు వ తేదీ వరకు ఈ ప్రోగ్రాం అనేది అనంతపురం రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అన్ని అంగన్వాడి సెంటర్స్ లోనూ కాన్సెంట్ డిపార్ట్మెంట్స్ సహకారంతో ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని గర్భవతులు బాలింతలకి తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే మురిపాలు పట్టించాలి అలాగే తల్లి పాలు పట్టడం వల్ల వచ్చే లాభాల గురించి తల్లిపాలు బిడ్డలకు పట్టించకపోతే వచ్చే నష్టాలు గురించి గర్భవతులకి బాలింతలకు అవగాహన కల్పించారు. అలాగే పురవీధుల వెంబడి ఫ్లకార్డ్స్ బ్యానర్స్ పోస్టర్ల ద్వారా కూడా ర్యాలీ నిర్వహించారు. ఇందులో గర్భవతులు బాలింతలు అంగ న్వాడీ వర్కర్స్ ఆయాలు హెల్త్ డిపార్ట్మెంట్ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎన్.వి.వినయ్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం

అనంతపురం రూరల్, అగస్ట్ 02 ప్రభాతవార్త



ఎన్ వి వినయ్ కుమార్

అనంతపురం నగరానికి చెందిన ఎన్. వి. వినయ్ కుమార్ కు తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా.టి. గౌరి మనోహర్ పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థి ఎన్. వి. వినయ్ కుమార్ తన పరిశోధన పూర్తి చేశారు. మీటిగేషన్ ఆఫ్ పవర్ క్వాలిటీ ఇష్యూస్ ఇన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ విత్ మల్టీలెవెల్ ఇన్వర్టర్ ఫర్ హార్మోనిక్ రిడక్షన్ యూజింగ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు. ఈ మేరకు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం వినయ్ కుమార్ కి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్, శ్రీమతి. బి. రాజమాణిక్యం ప్రకటించారు.

## పల్లె పల్లెల్లో పల్లె సింధూరమ్మ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 2, ప్రభాతవార్త

పుట్టపర్తి శాసనసభ్యురాలు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి కోడలు పల్లె సింధూరరెడ్డి పుట్టినరోజు వేడుకలను పల్లె పల్లెల్లో టిడిపి శ్రేణులు కోలాహలంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, ఓడిసి, అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షులు మహబూబ్ బాష, శివారెడ్డి, మాజీ కో ఆప్షన్ నిజాం, జెరిపిటి అంజినప్ప, అంజిన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, మస్తానమ్మ, మండోజి ఆరీఫ్‌ఖాన్, రంగారెడ్డి, రమణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు కొండకమర్లలో మాజీ సర్పంచ్ షఫీ, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జాకీర్ అహ్మద్, ఇడగుట్ట ఆంజనేయులు, డీలర్ షమూన్, చన్నకేశవులు, ఇర్షాద్, బాలక్రిష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, బషీర్ అహ్మద్, డీలర్ గంగులప్ప, సురేష్, సంగాల శ్రీనివాసులు, గండికోట భాస్కర్, నాగరాజు, చలపతి, ఇమ్రాన్, నరేంద్రారెడ్డి, డీలర్ సుధాకర్ నాయక్ తదితరులు ఎంపిడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు రామాంజినేయులు ఆధ్వర్యంలో కేక్ కోసి పంచిపెట్టారు. ఇనగళూరు, టి కుంట్లపల్లి, గౌనిపల్లి తదితర గ్రామాల్లో టిడిపి నాయకులు మిఠాయిలు పంచి పెట్టి జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. కాగా కొండకమర్లలో తెలుగు తమ్ముల్లు రెండు వర్గాలుగా విడిపోయి జన్మదిన వేడుకల్ని నిర్వహించడం గమనార్హం.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం రెండవ శనివారం పురస్కరించుకుని ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు శ్రీరంగనాథస్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## ఘనంగా శనిమహాత్మస్వామి, తోటదఅప్ప స్వామి, శ్రీసీతారామాంజనేయ స్వామి ఉత్సవ వేడుకలు

- గ్రామస్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



శణేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం



ఆంజినేయస్వామిని అలంకరించిన దృశ్యం

శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని అగళి మారుతినగర్‌లో వెలసిన శణేశ్వర స్వామి, తోటదఅప్ప, సీతారామాంజినేయ స్వామి, ఆంజినేయస్వామి, గణపతి అయ్యప్ప విఘ్నేశ్వర స్వామి, నవగ్రహాలకు వైభవంగా పూజలు జరిగాయి. స్వాముల మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో అలంకరించారు. మారుతినగర్‌లోని అన్ని దేవాలయాలను మామిడి అరటి తోరణాలతో అలంకరించడంతోపాటు విద్యుత్ దీపాలతో అలంకరించారు. అగళి, రామాపురం, ఎంఎంపాళ్యం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతి భక్తులు భక్తి శ్రద్దలతో స్వాములకు దీపాలను వెలిగించారు. మహా మంగళహారతి అనంతరం ఆలయ మండలి వారు గ్రామస్తులకంతా పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఉమేష్ హాజరై స్వాముల ఆశీర్వాదం పొందారు.

## శణేశ్వరస్వామి, తోటదఅప్ప స్వామి వేడుకల్లో జడ్పిటిసి

అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త



వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి

అగళి మారుతినగర్‌లో వెలిసిన శణేశ్వరస్వామి, తోటద అప్ప స్వామి, సీతారామాంజినేయ స్వామి, ఆంజినేయస్వామి వేడుకల్లో జడ్పిటిసి ఉమేష్ పాల్గొన్నారు. స్వాముల ఆశీర్వాదం పొందారు. తీర్థప్రసాదాల అనంతరం భక్తులతో కలిసి జడ్పిటిసి ఉమేష్, దేవుని ప్రసాదాన్ని స్వీకరించారు.

## బళ్లారి రాఘవ జీవితం తెలుగు జాతికి ఆదర్శనీయం

బత్తలపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త



బళ్లారి రాఘవ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

నాటక పితామహుడు బళ్లారి రాఘవ జీవితం తెలుగు జాతికి ఆదర్శనీయమని అధికారులు కొనియాడారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో బళ్లారి రాఘవ 145వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బళ్లారి రాఘవ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ కళామతల్లి ముద్దుబిడ్డ రాయలసీమలోని ఉమ్మడి అనంతపురం జిల్లా వాసి అన్నారు. నాటక రంగానికి వన్నెతెచ్చిన మహానటులలో బళ్లారి రాఘవ ఒకరన్నారు. సాహిత్యము, నటన ప్రతిభా, పాటవాలు బళ్లారి రాఘవకు బాల్యం నుంచే అలవడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యం.నరసింహ నాయుడు, పరిపాలన అధికారి జి.శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హలుకూరులో వైకాపా సమావేశానికి తరలిరండి

**రాష్ట్ర వైకాపా బిసి విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు**

అమరాపురం ఆగస్టు 2 ప్రభాతవార్త



రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు దృశ్యం

మండల పరిధిలోని హలుకూరు గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసీ విభాగపు వైకాపా ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు తెలిపారు. వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసి పార్టీ సంస్థాగత నిర్ణయాలు, కీలకమైన సలహాల, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీమంత్రి ఉష శ్రీ చరణ్, రాష్ట్ర వైకాపా ఆర్గనైజేషన్ యాక్టివిటీ కార్యదర్శి, పిఏసి సభ్యులువజ్ర భాస్కర్ రెడ్డి, మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, జిల్లాయువజన విభాగం అధ్యక్షులు అమరాపురం మండల ఇన్చార్జ్ గంగుల సుధీర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు, కావున మండల, నియోజకవర్గ అనుబంధ విభాగమ అధ్యక్షులు, మరియు రాష్ట్ర, జిల్లా స్థాయి వైకాపా కమిటీ సభ్యులు, స్థానిక ఎంపీపీ, వైస్ ఎంపీపీలు మాజీ కార్పోరేషన్ డైరెక్టర్లు, పంచాయతీ ఇంచార్జిలు, సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ కమిటీల సభ్యులు, గ్రామ వాలంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగాకోరారు.

## క్రొత్త వితంతు పింఛన్లు పంపిణీ చేసిన నాయకులు

అమరాపురం ఆగస్టు 2 ప్రభాతవార్త



పింఛన్లు పంపిణీ దృశ్యం

మండల పరిధిలోని వలస ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వితంతు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అమరాపురం మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ , టిడిపి మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, కృష్ణ, పంచాయతీ టిడిపి కన్వీనర్ నాగరాజు, నిరంజన్, చెరువు సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి తదితరులు పింఛన్ల పంపిణీ చేశారు. ఆలదపల్లిలో మండల క్లస్టర్ కో కన్వీనర్ మందు తారక్, జడ్పిటిసి పి ఆర్. నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ పాండు, రామకృష్ణ,,ఎంజారప్పలు పంపిణీ చేశారు. కే.శివరం నందు టిడిపి పంచాయతీ కన్వీనర్ చిక్కన్న, డీలర్ రమేష్, రామన్న పంపిణీ చేశారు. అదేవిధంగా శివరం నందు మాజీ సర్పంచ్ ఈరన్న ,యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్, మల్లికార్జున చెరువు సంఘం అధ్యక్షుడు వీరమల్లప్ప, జనసేన పార్టీ అధ్యక్షుడు శివకుమార్ తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు. హేమావతి నందు టిడిపి సీనియర్ నాయకుడు రామచంద్రప్ప సర్పంచ్ తిప్పేస్వామి గ్రామ కార్యదర్శి నరేష్ బాబు చంద్రశేఖర్ తదితరులు పింఛన్లు పంపిణీ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో శ్రీరామ్

బత్తలపల్లి ఆగస్టు 02 ప్రభాతవార్త



ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

ప్రజా సమస్యల పరిష్కారంకోసం తమ వంతు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శనివారం మీ సమస్యమా బాధ్యత కార్యక్రమం పోట్లమర్రి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలతో వచ్చిన ప్రతి ఒక్కరితో శ్రీరామ్ ఓపిగ్గా మాట్లాడుతూ అర్జీలు స్వీకరించారు. కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని సమస్యలకు రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని వారికి స్పష్టత ఇచ్చారు. ముఖ్యంగా హౌస్ మ్యాపింగ్, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు వంటి వాటి మీద అర్జీలు వచ్చాయి. స్థానిక నాయకులు ఈ సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకుంటారని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముల్లగూరి అయ్యప్ప, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడు, గంటాపురం జగ్గు, నెట్టెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

**తల్లిపాల వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది**

**పుట్టపర్తి సిడిపిఓ జయంతి**



తల్లిపాలు యొక్క ఆవశ్యకతను వివరిస్తున్న సిడిపిఓ జయంతి

కొత్తచెరువు ఆగస్టు 02 ప్రభాతవార్త

పుట్టిన బిడ్డకు తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పుట్టపర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ జయంతి అన్నారు. మండల కేంద్రమైన కొత్త చెరువులోని నామగుండ్ల వీధిలోగల అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈనెల ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నామగుండ్ల వీధిలోగల అంగన్వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవం సందర్భంగా సిడిపిఓ జయంతి మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆ తర్వాత తల్లిపాలతో పాటు ఆహారాన్ని అందించవచ్చునన్నారు. బిడ్డకు ఏ విధంగా పాలు ఇవ్వాలో విపులంగా వివరించారు.తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లికి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లిపాలులో ఉన్న పోషక పదార్థాలు మరి ఏమిట్లోనో ఉండవన్నారు. తల్లి పాలు త్రాగిన బిడ్డ చాలా ఆరోగ్యంగా ఉంటాడని, మెదడు సైతం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లి పాలు తాగిన బిడ్డ బలంగా ఉంటాడని, రెండు సంవత్సరాలకు వరకు తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు ఇస్తే చాలా ఆరోగ్యంగా ఉంటుందన్నారు . అదేవిధంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను సిడిపిఓ విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతీదేవి, అంగన్వాడి కార్యకర్తలు రాధా, ఉమాదేవి , స్వాతి, పర్వాన, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

కొత్తచెరువు ఆగస్టు 2 ప్రభాతవార్త




జి.కృష్ణప్ప డీఈవో సత్యసాయి జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్య ఉత్తరుల మేరకు సెప్టెంబర్ 5 వ గురుపూజోత్సవం (డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ) పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు (పురస్కారాలు) కొరకు అన్ని ప్రభుత్వం పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జికృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ పూర్తి చేసిన దరఖాస్తులను మూడు సెట్లు ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత ఉప విద్యా శాఖ అధికారి , (డిప్యూటీ డీఈవో), మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)వారికి అందజేయాలని తెలపారు అధికారులు ఈనెల 12వ తేదీ లోపు దరఖాస్తులను నిశితంగా పరిశీలించి డీఈఓ కార్యాలయానికి పంపవలెను ఇతర వివరాలకు deosss.blogspot.com లో పరిశీలించగలరు రాష్ట్రస్థాయి ఉత్తమఉపాధ్యాయ అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే వారు. కనీసం 10 సంవత్సరాలు బోధన అనుభవం కలిగి ఉండాలి,. గతంలో జిల్లాస్థాయి అవార్డు పొంది ఉండాలి, గతంలో అదే స్థాయిలో రాష్ట్రస్థాయి అవార్డు పొంది ఉండరాదు దరఖాస్తు దాగిన పై ఎటువంటి క్రిమినల్ కేసులు, ఆర్టికల్ ఆఫ్ చార్జెస్, శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు ఉండరాదు జాతీయ అవార్డుకు దరఖాస్తు చేసుకున్న వారు అనర్హులు అని తెలిపారు

## ప్రజల సమస్యలు తీర్చడం కోసమే "మీ సమస్య మా బాధ్యత"

**టిడిపి మండల కన్వీనర్ కూచి రామ్మోహన్**

తాడిమర్రి ఆగస్టు 2 (ప్రభాతవార్త)



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నాయకులు

శనివారం మండల పరిధిలోని మద్దెల చెరువు, మోదుగుల కుంట (తిరుమలా పురం) గ్రామాల లో "మీ సమస్య మా బాధ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలసమస్యలను స్వయంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు" మీ సమస్య మా బాధ్యత" కార్యక్రమాన్ని మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంద్వారా ఎవరికి ఏ సమస్య ఉన్నా అర్జీ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడు, పిన్నదరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్, మాజీ మండల కన్వీనర్ కోడెదల సాయి ,జనార్ధన్ నాయుడు, డీలర్ లక్ష్మీనారాయణ, సుధాకర్ నాయుడు, రవీంద్ర నాయుడు, కిషోర్ నాయుడు, తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సజావుగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు పంపిణీ..!..

**ప్రధానమంత్రి ప్రసంగాన్ని లైవ్ లో వీక్షించిన నేతలు**



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నేతలు

ధర్మవరం రూరల్ ఆగస్టు 02 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత నిధుల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానికంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం ద్వారా లక్షలాది రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతోంది. ఈ నేపథ్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ అరుణకుమారి, వైస్ చైర్మన్ అయ్యప్ప, లతో కలిసి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా కూటమి నేతలు ఈ కార్యక్రమానికి హాజరై, ప్రధానమంత్రి ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షించారు. అనంతరం బీజేపీ టిడిపి జనసేన నేతలు రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతును వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, రైతే దేశానికి మూలస్తంభం. అలాంటి అన్నదాతల కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల భవిష్యత్తును భద్రపరిచే విధంగా ఉంది. రాష్ట్రంలో ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం కోసం బీజేపీ టిడిపి జనసేన కూటమి కృషి చేస్తోంది అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, తహసిల్దార్ సురేష్, అగ్రికల్చర్ ఏవో ముస్తఫా, ఈ.ఓ.ఆర్.డి వెంకటేష్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ అరుణకుమారి, వైస్ చైర్మన్ అయ్యప్ప, మార్కెట్ యార్డు డైరెక్టర్లు సాకే ఓబులేసు, రాఘవరెడ్డి, ఆజాద్, బోర్డు సభ్యులు, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జనసేన పట్టణ అధ్యక్షులు శ్యామ్ అడ్డగిరి శ్యామ్, నబీరసూల్, పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో వైభవంగా నిర్వహించనున్న చేనేత దినోత్సవం

ధర్మవరం రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త



చేనేత దినోత్సవానికి ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు

ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కదిరి గేటు వద్ద ఘనంగా నిర్వహించనున్న చేనేత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని, కార్యక్రమ స్థలంలోని ముందస్తు ఏర్పాట్లను హ్యాండ్లూమ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ తో పాటు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆగమనానికి అనుగుణంగా భద్రతా చర్యలు, వేదిక ఏర్పాట్లు, అతిథుల సమాహార నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. స్థానిక బీజేపీ నేతలు, హ్యాండ్లూమ్‌శాఖ అధికారులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు. చేనేత వృత్తి ప్రజల జీవనాధారంగా నిలుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, వారి పట్ల సంఘీభావం వ్యక్తం చేసేందుకు మరియు ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ చేనేత దినోత్సవం ఒక ముఖ్యమైన వేదికగా నిలువనున్నదన్న హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో ఏ.డి రామకృష్ణ, చేనేత అభివృద్ధి నాయకులు శినా నాయక్, సుబ్బానాయుడు, సి.డి.ఈ శివ గోవర్ధన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు, జూటూర్ వెంకటేష్, సోమ్లా నాయక్, నారప్ప, రవి, కొండమీద రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు

**సీలింగ్ ఫ్యాన్లు, క్రీడ సామాగ్రి అందజేత**

తాడిమర్రి ఆగస్టు 2 (ప్రభాతవార్త)



పాఠశాలకు ఫ్యాన్లు, క్రీడా సామాగ్రి అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మండల పరిధిలోని ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు ముసుగు రాజశేఖర్, ముసుగు ఈశ్వరయ్య, సిపి రాఘవరెడ్డి, కల్లేశివయ్య, బిల్లే ప్రతాప్, అంకెతేజ, తదితర పూర్వ విద్యార్థులు పాఠశాల రుణం తీర్చుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానాల్లో నిలిపిన కన్నతల్లి లాంటి పాఠశాలకు తమ వంతు సహాయంగా ఏదో ఒకటి చేయాలన్న తపనతో పాఠశాల ఉపాధ్యాయులను సంప్రదించి పాఠశాలకు మరియు విద్యార్థులకు అవసరమైన వాటిని గుర్తించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కోరిక మేరకు శనివారం తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు చేతుల మీదుగా10 సీలింగ్ ఫ్యాన్లు మరియు విద్యార్థులకు అవసరమైన క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మనం ఏ స్థాయిలో ఉన్నా ఎక్కడ ఉన్నా బాల్యంలో మనకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను, తమకు గుర్తింపు తెచ్చిన పాఠశాలకు ఎంతో రుణపడి ఉన్నామని, పాఠశాలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందించేందుకు వెనకాడమని అన్నారు. పాఠశాల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించిన పూర్వ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు మరియు ఉపాధ్యాయులు ఆత్మకూరు గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఏడు శనివారాల వ్రతం..

ధర్మవరం రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త



పూజలందుకుంటున్న వెంకటేశ్వర స్వామి

పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ ఆధ్వర్యంలో అర్చకులు రాజేష్ ఆచార్యులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పూజా కార్యక్రమాలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది.

## 47,680 మంది రైతులకు రూ.33.38 కోట్లు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సాయం

-అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మెగా చెక్కు ఆవిష్కరణ



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన 47,680 మంది రైతులకు మొదటి విడతగా 33.38 కోట్ల రూపాయలు సాయం వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ఉద్యానశాఖ కార్యాలయంలో శనివారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరుగగా కూటమి నాయకులతో కలిసి మెగా చెక్కును ఆవిష్కరించారు. ఈ





అన్నదాత సుఖీభవ మెగా చెక్కును అవిష్కరిస్తున్న ఏడీఏ, కూటమి నాయకులు

సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగుదారుల కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14,000 రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6,000 రూపాయలు వెరసి ఏడాదికి 20,000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ క్రాప్ బుకింగ్ జాబితా ఆధారంగా సొంత భూమిలేని కౌలుదారుడుగా ధ్రువీకరించిన తర్వాత అక్టోబర్‌లో 10వేల రూపాయలు, రబీ పంట అనంతరం 10వేల రూపాయలు కౌలు రైతులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, యేళ్ళ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, నాయకులు ఎం.వరప్రసాద్, బి.సు ఒకన్న, యేళ్ళ మణిచౌదరి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మినారాయణ, మండల అధ్యక్షులు వి.ధనుంజయ ఆచారి, నాయకులు మాలపాటి హరి, అగ్రికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం

-పర్యాటకులతో కిటకిటలాడుతున్న క్షేత్రం

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ అష్టమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి చ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళ క్షేత్రంలో తుంగభద్ర జలాలకు పూజలు

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ అష్టమి శనివారం తుంగభద్ర జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. హెచ్ఎల్సీ కాలువ నీరు మొత్తాన్ని మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌ను (ఎంపీఆర్) నింపడానికిగాను మోపిడి లింక్ ఛానల్ నుండి విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. క్షేత్రం గుండా పారే తుంగభద్ర జలాలకు ప్రతి ఏడాది పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, శివస్వామి పూజలు చేసి జలాలకు వాయినం సమర్పించి రైతులకు పంటలు బాగా పండాలని, ఎలాంటి ప్రమాదాలు జరుగరాదని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ బి.సి.మారెన్న, నాయకులు షేక్షానుపల్లి నరేష్, ఎం.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభపై హర్షం వ్యక్తం చేసిన రైతులు



సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

రామగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని నసనకోట గ్రామంలో రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. శనివారం గ్రామంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పరిటాల సునీత చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేసి ఆనందాన్ని పంచుకున్నారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఒక్కో రైతు కుటుంబానికి రూ.7వేలు చొప్పున లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమైంది. రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రన్న రైతులకు అన్నదాత సుఖీభవ విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగా శ్రీధర్‌నాయుడు, ఎంపిటిసి శ్రీనివాసులు, ఉప సర్పంచు జ్యేష్ట గంగాధర, లింగన్న, అగ్రికల్చర్ ప్రకాష్, కాంతస్వామి, షణ్ముఖ ప్రసాద్, ధర్మవరపు ముత్యాలు, సుదాకర్, కట్టుబడి రామాంజి, శంకర, ఎల్.ముత్యాలప్ప, ప్రభాకర్ పాల్గొన్నారు.

# రైతు కష్టం తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు.. పరిటాల శ్రీరామ్

**నియోజకవర్గంలో 37,903మంది రైతులకు, 26.53కోట్ల లబ్ధి**



ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పరిటాల శ్రీరామ్ తదితరులు

**బత్తలపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతు పడే కష్టం విలువ బాగా తెలుసునని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఈపథకం అమలు చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు వడ్లతో అభిషేకం చేశారు. ఆ తర్వాత పాలాభిషేకం చేశారు.



అన్నదాత సుఖీభవ పూలతో అలంకరించిన దృశ్యం

నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద 37,903మంది రైతులకు గాను 26 కోట్ల 53 లక్షలు సాయం అందింది. ఈ మెగా చెక్కును శ్రీరామ్, అధికారులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతంలో వ్యవసాయం అయినా ఒ క ఎత్తు, తీవ్ర కరవు బారిన పడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంకో ఎత్తు అన్నారు. ఇక్కడ పంటల సాగు అంటే ఒక సాహసంగా ఉంటుందన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక చాలా సార్లు రైతులు నష్టపోయారన్నారు. ఇలా రైతులు నష్టపోయినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వంటి వాటి రూపంలో ఆదుకున్నారన్నారు. గత ఐదేళ్లలో రైతులకు ఎలాంటి ప్రోత్సాహకాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం కింద 10వేల కోట్లు ఖర్చు చేశారని.. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకానికి తొలి విడుతలోనే రూ.2,342.92 కోట్లు రైతులకు ఇస్తున్నారన్నారు. పీఎం కిసాన్ కింద రెండు వేలు.. అన్నదాత సుఖీభవ కింద 5వేలు చొప్పున మొత్తం 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. ఈ డబ్బు ఎంతో కొంత రైతుకు ఉపయోగపడుతుందన్నారు. మిగిలిన రెండు విడుతల్లో కూడా రైతులకు సాయం అందుతుందన్నారు. ఇప్పటికే సబ్సిడీ డ్రిప్పు, స్ప్రింక్లర్లు, గోకులం షెడ్లు, డ్రోన్లు వంటివి అందజేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మరింత మేలు చేసే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఓబిరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముండ్లగూరి అయ్యప్ప, కూటమి నాయకులు, వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరాపురం ఆగస్టు 2 ప్రభాతవార్త**



టిడిపి నాయకులు దృశ్యం

రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతాంగాన్ని ఆదుకోవడానికి సూపర్ సిక్స్ హామీల లో భాగంగా శనివారం మొదటి విడత రైతుల ఖాతాలోకి 7 వేలరూపాయలు జమ చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆర్ జయకుమార్ ,మండల తెలుగు రైతు యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిసారి కూడా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోని రైతులకు పంటల బీమా పంట నష్ట పరిహారం మరియు డ్రిప్పు స్ప్రింక్లర్లు 100 సబ్సిడీతో పాటు శాశ్వతంగా సాగునీరును అందించడానికి అనేక ప్రాజెక్టులను నిర్మాణం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయంలో రైతు భరోసా పేరిట జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రైతాంగాన్ని దగా చేశారని ఉత్తుత్తి హామీలతో రైతులను మోసగించారని ఆరోపించారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కడ కూడా రైతుల పక్షాన నిలబడి ఒక్క ప్రాజెక్టును నిర్మాణానికి పూలుకోలేదని ఆయన ఆరోపించారు. నేడు రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాష్ట్రంలోని రైతాంగం ఆనందంతో ఆయనకు ఆశీస్సులు అందిస్తున్నట్లు ఉగ్ర నరసింహ పేర్కొన్నారు.

# సీతారామ కళ్యాణ మండపాన్ని సద్వినియోగం చేసుకోండి

**- తక్కువ ధరకే అద్దెకు కళ్యాణ మంటపం**

**అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త**



సీతారామ కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించిన దృశ్యం

అగళి మారుతినగర్‌లో వెలిసిన సీతారాంజినేయ స్వామి కళ్యాణ మండపం అధ్వాన స్థితిలో ఉండగా దానిని పునర్నిర్మించి దాన్ని అందంగా రూపు దిద్దారు. ఈ కళ్యాణ మండపంలో వివాహాల తోపాటు నామకరణాలు, వివిధ శుభ కార్యాలను నిర్వహించుకోవచ్చని ఆలయ మండలి ట్రస్టు వారు తెలిపారు. తక్కువ ధరకే కళ్యాణ మండపం అద్దెకు ఇస్తామని, ఇక్కడ అన్ని వసతులు ఏర్పాట్లు ఉన్నాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరారు.

# ఎస్ఎఫ్ఐ ఉరవకొండ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా రాజేష్, కార్యదర్శిగా హరూన్ రషీద్**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



రాజేష్, హరూన్ రషీద్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఉరవకొండ పట్టణ నూతన కమిటీ ఎన్నికైంది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం జరుగగా ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హోతూరు పరమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఉరవకొండ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా రాజేష్, కార్యదర్శిగా హరూన్ రషీద్, ఉపాధ్యక్షుడిగా చిరంజీవి, సహాయ కార్యదర్శులుగా కార్తీక్, సిద్ధార్థలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హోతూరు పరమేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉరవకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వసతులు మెరుగుపర్చాలని, పీడీలను నియమించి క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని కోరారు. కళాశాలల సమయాలను గత విద్యా సంవత్సరం తరహాలో కొనసాగించాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిపోయినా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అనుమతులు ఇవ్వకపోవడం సరైంది కాదని వాపోయారు.

# పెన్నహోబిళ క్షేత్రంలో హైమాస్ట్ లైట్ల వెలుగులు

**-ఆలయ నిధులు రూ.7.80 లక్షలతో ఏర్పాటు**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రారంభోత్సవం దృశ్యం

లక్ష్మినరసింహస్వామి కొలువైన మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో హైమాస్ట్ లైట్ల వెలుగులు విరజిమ్ముతున్నాయి. క్షేత్రంలోని ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయం కూడళితోపాటు, ఉత్తర ద్వారం ఎదగురుగా గుట్టపైన 7.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ లైట్లను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు మాట్లాడుతూ ఆలయానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదివరకే ఉరవకొండ రోడ్డు కూడళిలో హైమాస్ట్ లైటును ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, టీడీపీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ బి.సి.మారెన్న, నాయకులు షేక్షానుపల్లి నరేష్, ఎం.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధుడి మృతదేహానికి అంత్యక్రియలు

**-ఆసుపత్రిలో మరణించిన జార్ఖండ్‌కు చెందిన వృద్ధుడు**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



అనాథ వృద్ధుడి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కన్నుమూసిన జార్ఖండ్ రాష్ట్రం భవన్ జిల్లాకు చెందిన రాజేంధర్ (70) అనే అనాథ వృద్ధుడికి అపద్బాంధవ ట్రస్టు, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు పోలీస్, మేజర్ పంచాయతీ అధికారుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. గత మూడు రోజుల క్రితం పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆవరణం లో రాజేంధర్ నిస్సహాయ స్థితిలో పడివుండగా సమాచారం అందుకున్న ఆపదా ్బంధవ ట్రస్టు అధ్యక్షులు వేల్పుల మురళి వెంటనే స్పందించి అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈక్రమంలోనే చికిత్స పొందుతూ మధ్యాన్నం ఆయన మరణించగా మృతదేహానికి స్థానిక గుంతకల్లు రోడ్డులోని హిందూ స్మశాన వాటికలో సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవ ట్రస్టు అధ్యక్షులు వేల్పుల మురళి, సభ్యులు నవీన్, వివేకానంద, నూర్‌బాషా, భీమేష్, అశోక్, రమేష్, నవీన్, పోలీసు కానిస్టేబుల్ సోమశేఖర్, పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# షేక్షానుపల్లి తండాలో తల్లిపాల వారోత్సవాలు

**-అవగాహన కల్పించిన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ యు.వెంకటరమణ**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



తల్లిపాల వారోత్సవాల దృశ్యం

మండల పరిధిలోని షేక్షానుపల్లి తండా గ్రామంలో శనివారం పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మి చందన పర్యవేక్షణలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ యు.వెంకటరమణ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివన్నారు. తల్లిపాలు మాత్రమే శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయని వివిధ రకాల వ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు. తల్లిపాలు బిడ్డకు సులువుగా జీర్ణమై జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుందన్నారు. తల్లిపాలు తల్లీబిడ్డకు మధ్య బంధాన్ని పెంచుతాయని మానసిక ఆరోగ్యానికి, మెదడు అభివృద్ధికి సహాయపడి, గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వివరించారు. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలనే ఇవ్వాలని ఆ తరువాతనే అదనపు పోషకాహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలవల్ల కలిగే నష్టకష్టాలు, కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు ప్రసాద్‌రావు, ఎంఎల్‌హెచ్‌పీ చందన, ఆశ కార్యకర్త లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిజనోద్ధరుడు గట్టు వెంకటరమణప్ప 87వ వర్ధంతి

**-విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గాంధీ హరిజన హాస్టల్ కమిటీ**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



గట్టు వెంకటరమణప్ప విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు

హరిజనోద్ధరుడు గట్టు వెంకటరమణప్ప 87వ వర్ధంతి శనివారం ఉరవకొండ పట్టణంలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ ఘనంగా నిర్వహించింది. స్థానిక పోలీస్ స్టేషన్ పక్కనగల హరిజన హాస్టల్ ముందుగల గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి పూలమాలవేసి పూజలు చేసిన హాస్టల్ కమిటీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గట్టు వెంకటరమణప్ప హరిజనుల భవిష్యత్తు బాగుండాలని జాతిపిత మహాత్మా గాంధీ పిలుపునందుకొని 1933 జూన్ 15న హరిజన హాస్టల్ ఏర్పాటుకు స్థలాన్ని తీసుకొని హాస్టల్‌ను ఏర్పాటు చేశారన్నారు. నాటి నుండి నియోజకవర్గంలోని ఎంతో మంది హరిజనులు ఈ హాస్టల్‌లో చేరి విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. ఆయన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు మీనుగ గోపాల్, కోనాపురం ఎర్రిస్వామి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, చిన్నముష్టూరు అడ్వకేట్ సురేష్, గుర్రం రామాంజినేయులు, షేక్షానుపల్లి రమేష్, లత్తవరం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల గూర్చి అవగాహన పెంచుకోవడం అవసరం

**-న్యాయమూర్తి, జాగృతి యూనిట్ ఛైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**




అవగాహన కల్పిస్తున్న జడ్జీ, జాగృతి యూనిట్ ఛైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి



హాజరైన మహిళలు

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్‌పర్సన్, జాగృతి యూనిట్ ఛైర్‌పర్సన్ డి.దుర్గాకళ్యాణి అన్నారు. నల్సా లీగల్ సర్వీసెస్ అదేశాల మేరకు జాగృతి 2025 స్కీం ఏర్పాటులో భాగంగా స్టేట్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూచనల మేరకు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మహిళలకు, జాగృతి యూనిట్ సభ్యులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ స్కీమ్స్, పథకాల గూర్చి వివరించారు. లీగల్ ఎయిడ్, ఉచిత న్యాయ సహాయము, సీనియర్ సిటిజన్ హక్కులు, మానసిక అనారోగ్యం, మేథో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024, పేదరిక నిర్మూలన పథకాల ప్రభావంతమైన పథకం అమలు 2015, యాసిడ్ దాడుల బాధితులకు చట్టపరమైన సేవలు పథకం, 2016 మహిళా చట్టాలు, ఫోక్సో చట్టం గూర్చి వివరించారు. అనంతరం జాగృతి యూనిట్ గ్రాస్ రూట్ లెవెల్ యూనిట్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్లు వై.లక్ష్మినారాయణరెడ్డి, బి.శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్లు శాంతి స్వరూప్, బెంజిమన్, మల్లికార్జున, శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ళ వ్యర్థాలను రోడ్ల పక్కన వేస్తే చర్యలు

**-వ్యాపారులను హెచ్చరించిన పంచాయతీ కార్యదర్శి**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



చికెన్ షాపుల యజమానులతో మాట్లాడుతున్న మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

కోళ్ళ వ్యర్థాలను రోడ్ల పక్కన ఎక్కడ పడితే అక్కడ పారబోస్తే చర్యలు తప్పవని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ హెచ్చరించారు. శనివారం ఆయన పట్టణంలోని కణేకల్లు బైపాస్, కొలిమి ప్రాంతం, కె.కె.పెట్రోల్ బంకు వద్ద చికెన్ దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులను పంచాయతీ కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. కోళ్ళ వ్యర్థాలను బైపాస్ రోడ్డు, ఇతర రోడ్ల పక్కన వేయడంవల్ల వాటిని తినడానికి కుక్కలు, ఇతరత్రా జంతువులు వస్తుండటంతో రోడ్డు ప్రమాదాలు జరుగడంతోపాటు, దుర్వాసనతో ప్రమాణీకులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఇక నుంచి వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పారబోస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# నేడు ఉరవకొండలో జిల్లాస్థాయి యోగాసన పోటీలు

**-వివిధ విభాగాల్లో పోటీలకు సిద్ధమైన విద్యార్థులు**



యోగా గురువు తాటికొండ వెంకట్‌తో జిల్లాస్థాయి యోగాసన పోటీలకు సిద్దమవుతున్న విద్యార్థులు

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఉరవకొండలో నేడు జిల్లాస్థాయి యోగాసన పోటీలు భారత ప్రభుత్వ క్రీడల మంత్రిత్వశాఖ ద్వారా గుర్తింపు పొందిన యోగాసన భారత్ ఆధ్వర్యంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అనంతపురం వారిచే అసోసియేషన్ ఆఫ్ యోగా ఇన్ ఉరవకొండ వారి సహకారంతో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగనున్నాయి. జిల్లాస్థాయి యోగాసన పోటీల్లో 10 సంవత్సరాల వయసుగల పిల్లల నుండి 55 సంవత్సరాల వయసుగలవారు వివిధ విభాగాల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. ఇచ్చిన సిలబస్ ఆధారంగా యోగాసన, రితమిక్ యోగా, ఆర్టిస్టిక్ యోగాలపై పోటీలు జరుగనుండగా విజేతలను సత్కరిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు 10వ తరగతి తరువాత ఉన్నత కళాశాలల్లో ప్రవేశం, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడనుంది.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**-వానవోలులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు**

**గోరంట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఒ శాంతలక్ష్మి అధ్యక్షతన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఒ తల్లిపాలపై గర్భవతులు, బాలింతలకు, తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవని, బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలని, ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటివని, బిడ్డకు కావాల్సిన అన్ని పోషక పదార్థాలు తల్లిపాలలో మాత్రమే వుంటాయన్నారు. 6 నెలలు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, బిడ్డకు 2 సంవత్సరాలు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు ఇవ్వాలన్నారు. అలాగే వానవోలు హైస్కూల్‌లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోరంట్ల మండల ఎంఇఒ జాన్‌రెడ్డప్ప పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాల్య వివాహ నిర్మూలనపై బాలికలకు అవగాహన కల్పించారు. అమ్మాయిలు ఒక లక్ష్యం పెట్టుకొని బాగా చదువుకుని మంచి స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే బాలల చట్టాలు, ఫోక్సో చట్టం మరియు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి, ఐసిపిఎస్ కౌన్సిలర్ శివలత, అంగన్‌వాడి టీచర్లు జ్యోతి, శోభ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించండిజిల్లా ఎస్పీ వి.రత్న

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 02, ప్రభాతవార్త ప్రతినిది**

ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో మరియు జరిగిన బ్యాంక్ దొంగతనాల గురించి తెలియజేస్తూ అలాంటి సంఘటనలు జరగకుండా బ్యాంకుల వద్ద భద్రత ప్రమాణాలు పాటిస్తూ ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న బ్యాంక్ అధికారులకు సూచించారు. బ్యాంకుల వద్ద భద్రత ప్రమాణాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంక్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు కనిపించేలా సీసి టీవీ కెమెరాలను అమర్చడమే కాకుండా ఏటీఎం ల వద్ద 24శ్రీ7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక హెచ్ డి కెమెరాలను అమర్చాలని ,వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర కాల్స్ నెంబర్లు మీ బ్యాంకులకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా కనిపించేలా బోర్డులపై ప్రదర్శించాలన్నారు. నేర నియంత్రణ లక్ష్యంగా పోలీసు అధికారులు సిబ్బంది ఏటీఎం బ్యాంకులను సందర్శించి తనిఖీలతో పాటు గస్తీలు ముమ్మరం చేయాలని, బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసే విధంగా ఉండాలన్నారు ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు,సంబందిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సెక్యూరిటీ మరియు ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో బ్యాంకు ప్రాంతంలో లైటింగ్ బాగా ఉండే విధంగా చూడాలన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు. లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్, ఓటిపి ప్రాడ్స్, ఏపీకే ఫైల్స్, డిజిటల్ ప్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ప్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ మీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకులను సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశించారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు. పోలీసులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు, డీఎస్పీ విజయ్ కుమార్, ఎల్ డి ఎం ఏవి రమణ కుమార్, వివిధ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు రమేష్, శశిధర్, ముఖర్జీ , డిసిఆర్బి, సైబర్ సీఐలు శ్రీనివాసులు, మోహన్, జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు , నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ 9వ తరగతి విద్యార్థి మృతి

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 02 ప్రభాతవార్త**



మృతి చెందిన విద్యార్థి జగన్‌మోహన్

చెన్నేకొత్తపల్లి మండలంలోని నామాల గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి జగన్మోహన్ శుక్రవారం ఆత్మహత్యాప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు చికిత్స నిమిత్తము ధర్మవరం ప్రభుత్వసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ప్రథమ చికిత్సచేసి మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు వెళ్లాలని సూచించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే..నామాల గ్రామానికి చెందిన సంజమ్మ కోటంక గ్రామంలోని సుబ్రహ్మణ్యంను పెళ్లి చేసుకున్నారు. కరోణ సమయంలో అయన మృతి చెందారు. దీంతో సంజమ్మ జీవనోపాధి కోసం నామాల గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఒక కుమారుడు కుమార్తె కలరు. కుమారుడు జగన్మోహన్‌ను పెనుగొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో చేర్పించి హాస్టల్‌లో ఉండేటట్లు ఏర్పాటు చేశారు. ఇది గిట్టని జగన్మోహన్ గత మూడు రోజుల క్రితం నామాల గ్రామానికి వచ్చారు. మృతుని తల్లి సంజమ్మ ఆగస్టు ఒకటిన పింఛన్ డబ్బులు తీసుకోవడానికి కోటంక గ్రామానికి వెళ్లారు. ఇంటిలో ఎవరూ లేని సమయం చూసి విషపు గుళికలు మింగి ఆపస్మారక స్థితిలో పడిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన చుట్టుపక్కల వారు చికిత్స నిమిత్తము ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు జగన్మోహన్‌ను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున జగన్మోహన్ మృతి చెందారు. ఉన్న ఒక్కగా నొక్కకుమారుడు అకాల మరణంతో విద్యార్థి తల్లి సంజమ్మ బోరున విలపించింది, ఆమెను ఓదార్చడం ఎవరితోను కాలేదు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

**రామగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త**



ర్యాలీ నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

పుట్టిన బిడ్డ నుంచి ఎదుగుదల వరకు తల్లిపాలే శ్రేష్టమైనవని సీడిపిఓ పేర్కొన్నా రు. శనివారం మండలంలోని సుద్ద కుంటపల్లి గ్రామం లో ప్రపంచ తల్లిపా ల వారోత్సవాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 1వ తేది నుంచి 7వ తేది వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత, సూపర్‌వైజర్ లలితా కిరన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తల్లిపాలకు మద్దతు నిచ్చే స్థిరమైన వ్యవస్థను ఏర్పాటుచేసి తల్లిపాలసంస్కృతి ప్రాధాన్యతఇవ్వాలని పిలుపుని చ్చారు. తల్లిపాలు బిడ్డకు హక్కు, బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లిపాలే ముఖ్యమన్నారు. తల్లిపాలు బిడ్డకుఇవ్వడంవల్ల బిడ్డఆరోగ్యంగా ఉంటుందన్నా రు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

# తల్లి ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టమైనవి



తల్లి పాల వారోత్సవాల గురించి తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, ఆగస్టు 2 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో అనిమిరెడ్డి పల్లి గ్రామంలో శనివారం తల్లి ముర్రిపాలు బిడ్డకు శ్రేష్టమైనవని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలు 1వ తేది నుంచి 7వ తేది వరకు ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించాలని ఈ తల్లిపాల వల్ల బిడ్డకు శక్తిని ఇస్తుందని ప్రతి మూడు నెలల వరకు తల్లిపాలను అందించాలని తెలిపారు. తల్లులు కూడా ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, బాలింతలకు బిడ్డను చూసుకునే విధానంపై సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, నర్సులు, ఆశావర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

